# ఆదిలాబాద్ వార్త



మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్

గురువారం 20, నవంబర్ 2025


## యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**✪ ఏఎస్పీ చిత్తరంజన్ ✪ గిరిజన గ్రామాల్లో దుప్పట్ల పంపిణీ**

కెరిమెరి, నవంబర్ 19, ప్రభాతవార్త

యువత బాదకద్రవేయులకు దూరంగా ఉండాలని కొమరం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ చిత్తరంజన్ అన్నారు జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఆదేశాల మేరకు ఆసిఫాబాద్ ఏఎస్పీ చిత్తరంజన్ కెరమెరి మండలంలో పోలీసులు మీకోసం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఇందులో భాగంగా బాబీఝరి గ్రామపంచాయతీకి చెందిన లైన్ పటార్ గ్రామంలో 40 బ్లాంకెట్స్, గౌరీ గ్రామంలో 40 బ్లాంకెట్స్ పంపిణీ చేయడమే కాకుండా యువతకు వాలీబాల్ కిట్ ను అందజేశారు. పరంధోలి గ్రామంలోనూ యువతకు ప్రత్యేకంగా వాలీబాల్ కిట్లు పంపిణీ చేశారు. ఈ ప్రాంతాల్లో తీవ్ర చలి, అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదవుతుండటంతో ప్రజలు ఇబ్బందులు పడకుండా ఈ సేవ కార్యక్రమం చేపట్టినట్లు ఏఎస్పీ చిత్తరంజన్ తెలిపారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, గ్రామాల్లో కొత్తగా కనిపించే అనుమానాస్పద వ్యక్తులు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వాంకిడి సీఐ సత్యనారాయణ, కెరిమెరి ఎస్సై మధుకర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి మహిళకు చీర అందించాలి

**వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**




ఆసిఫాబాద్, నవంబర్ 19, ప్రభాతవార్త

18 ఏళ్ళు నిండిన ప్రతి మహిళకు ఇందిరమ్మ మహిళా శక్తి క్రింద ఏకరూప చీరలు పంపిణీ చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాద్ లోని రాష్ట్ర సచివాలయం నుండి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ప్రతి మహిళకు ఏకరూప చీరల పంపిణీ పై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ధనసరి అనసూయ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు, సెర్ప్ సిఈఓ దివ్య దేవరాజన్‌లతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, గ్రామీణ అభివృద్ధి అధికారులు, సెర్ప్ అధికారులు, జిల్లా, మండల మహిళా సమాఖ్య ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కుమురం భీం కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, డేవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, గ్రామీణ అభివృద్ధి అధికారులు, జిల్లా, మండల సమాఖ్య సభ్యులు, ఐకెపి డిపిఎంలు, ఏపిఎంలతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు ఇప్పటివరకు 35,758 ఏకరూప చీరలు వచ్చాయని, ఇంకా రావలసి ఉందని తెలిపారు. ఈ నెల 19 నుంచి డిసెంబర్ 9 వరకు ఇందిరమ్మ జయంతి సందర్భంగా మహిళల ఉన్నతి తెలంగాణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రజాప్రతినిధుల సమన్వయంతో చీరల పంపిణీ కార్యక్రమం పారదర్శకంగా నిర్వహిస్తామని తెలిపారు. సిర్పూర్ నియోజకవర్గానికి నోడల్ అధికారిగా కాగజ్ నగర్ సబ్ కలెక్టర్, ఆసిఫాబాద్ నియోజకవర్గానికి నోడల్ అధికారిగా ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి


మిగతా 2లో..





## బాధిత కుటుంబాలను పరామర్శించిన మంత్రి వివేక్

మందమర్రి, నవంబర్, ప్రభాతవార్త

మందమర్రి పట్టణంలో పలువురు బాధిత కుటుంబాలను కార్మిక మైనింగ్ శాఖ మంత్రి డా. గడ్డం వివేక్ వెంకటస్వామి పరామర్శించారు. షిర్కె ప్రాంతానికి చెందిన తాళ్ల రమేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం, మొయ్య రాంబాబు సతీమణి రోడ్డు ప్రమాదంలో మరణించడం, బీజేపీ నాయకుడు రాంటంకి దుర్గరాజు కుమారుడు గుండెపోటుతో మరణించడం, అంగడి బజార్


మిగతా 2లో..




## కేరళ లక్కీ డ్రా పేరుతో భారీ సైబర్ మోసం

**✶ ఒక్క యూట్యూబ్ వీడియోతో 56,299 రూపాయల నష్టం**

**✶ సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : మందమర్రి ఎస్ఐ రాజశేఖర్**

మందమర్రి, నవంబర్ 19, ప్రభాతవార్త

మందమర్రి మండలంలోని ఊరురామకృష్ణాపూర్‌కు చెందిన వ్యక్తి ఓ నకిలీ కేరళ లక్కీ డ్రా యూట్యూబ్ వీడియో నమ్మి భారీ సైబర్ మోసానికి గురైన ఘటన వెలుగులోకి వచ్చింది. లాటరీల పేరుతో అమాయకులను వలలో వేసుకునే మోసగాళ్ల ధోరణి పెరగడంతో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. వివరాల్లోకి వెళితే బాధితుడు యూట్యూబ్‌లో ప్రచారమవుతున్న కేరళ లక్కీ డ్రా వీడియోను చూసి, అందులో పేర్కొన్న ప్రకారం ఏకంగా ఫోన్‌పే ద్వారా 20 రూపాయలు చెల్లించి లాటరీ టికెట్ కొనుగోలు చేశాడు. అనంతరం గుర్తు తెలియని నెంబర్ నుంచి వాట్సాప్‌లో వచ్చిన సందేశం ద్వారా, తాను 5 లక్షల రూపాయలు గెలుచుకున్నట్లు తెలియజేశారు. ఈ బహుమతిని పొందాలంటే ప్రాసెస్ ఫీజు పేరిట


మిగతా 2లో..




## గంజాయి కేసులో ఇద్దరు అరెస్టు



తాండూర్, ప్రభాతవార్త:

మాదారం పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను బుధవారం అరెస్టు చేసినట్లు తాండూర్ సీఐ దేవయ్య తెలిపారు. ఆయన కథనం ప్రకారం గోలేటి ప్రాంతానికి చెందిన


మిగతా 2లో..


## గుర్తింపు సంఘం ఎన్నికల హామీల అమలుకు కృషి

**✦ ఏఐటీయూసీ కృషి ఫలితంగానే భూగర్భ గనుల జీవితకాలం పెంపు**

**✦ ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య**


2లో..


– నస్పూర్, నవంబర్ 19, ప్రభాతవార్త



# సింగరేణి గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టుల నిర్మాణం, విద్యుత్ అమ్మకంలో సహకారానికి అంగీకారం

**✻ సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్ సమక్షంలో ఒప్పందం**

**జైపూర్, నవంబర్ 19, ప్రభాతవార్త**

సింగరేణి సంస్థ పునరుద్పాదక ఇంధన రంగంలో విద్యుత్ ప్రాజెక్టులను పెద్ద ఎత్తున చేపట్టబోతున్న నేపథ్యంలో ప్రముఖ జాతీయ స్థాయి విద్యుత్ ఉత్పాదక సంస్థ ఎన్టీపీసీ అనుబంధ కంపెనీ ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్‌తో ఒక కీలక ఒప్పందం చేసుకుంది. బుధవారం హైదరాబాద్‌లో జరిగిన ఒప్పంద కార్యక్రమంలో సింగరేణి సీ అండ్ ఎం.డీ ఎన్. బలరామ్‌తో పాటు సంస్థ డైరెక్టర్లు, ఎన్.జీ.ఈ.ఎల్ తరఫున ఉన్నతాధికారులు ఆర్. మోర్య, బిమల్ గోపాల చారి పాల్గొన్నారు. ఒప్పంద వివరాలను సింగరేణి సంస్థ ఛైర్మన్ ఎన్. బలరామ్ వివరిస్తూ సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా పలు పునరుద్పాదక ఇంధన రంగంలో ప్లాంట్లను నెలకొల్పాలని నిర్ణయించిందని, జాతీయ స్థాయిలో విద్యుత్పాదనలో దశాబ్దాల అనుభవం ఉన్న ఎన్టీపీసీ సహకారాన్ని తీసుకోదలచామని, ఎన్టీపీసీ సంస్థ గ్రీన్ ఎనర్జీ ఉత్పాదన కోసం ఏర్పాటు చేసిన ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ సంస్థతో కీలక ఒప్పందం కుదుర్చుకున్నామన్నారు. సింగరేణి సంస్థ మేడిపల్లి ఓపెన్ కాస్ట్ గని వద్ద 500 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించిందని, అలాగే సోలార్ విద్యుత్తును 5 వేల మెగావాట్లకు పెంచాలని నిర్ణయించిందని, మణుగూరు వద్ద జియో థర్మల్ పవర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయాలని యోచిస్తోందని, గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్ కూడా నిర్మించాలన్న లక్ష్యంగా ముందుకు పోతున్నామన్నారు. ఈ నేపథ్యంలో విద్యుత్ ఉత్పత్తి రంగంలో అపార అనుభవం గల ఎన్టీపీసీ తోనూ అనుబంధ సంస్థ అయిన ఎన్.జి.ఈ. ఎల్ కంపెనీ తోనూ ఒప్పందం కుదుర్చుకోవడం ఒక శుభ పరిణామం అన్నారు. గ్రీన్ ఎనర్జీ ప్లాంట్‌ల ఏర్పాటులో సాంకేతిక సహాయం లేదా ఉమ్మడి భాగస్వామ్యం అంశం కూడా పరిశీలిస్తున్నామన్నారు. భవిష్యత్‌లో సింగరేణి గ్రీన్ ఎనర్జీ ప్లాంట్‌ల ద్వారా ఉత్పత్తి అయిన విద్యుత్తును విక్రయంలోనూ ఎన్టీపీసీ సహకారం తీసుకోనున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఎన్టీపీసీ అనుబంధ సంస్థ ఎన్.జీ.ఈ.ఎల్ ఉన్నతాధికారి బిజినెస్ డెవలప్మెంట్ హెడ్ బిమల్ గోపాలాచారి, సివిల్ ఇంజినీరింగ్ హెడ్ ఆర్.ఆర్.మోర్యలు మాట్లాడుతూ సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తితో పాటు గ్రీన్ ఎనర్జీ రంగంలోకి కూడా ప్రవేశించడం ఆహ్వానించదగ్గ పరిణామం అన్నారు. తాము కూడా గ్రీన్ ఎనర్జీ వైపు వేగంగా అడుగులు వేస్తున్నామని ఇరువురి పరస్పర సహకారం, భాగస్వామ్యంతో దేశ విదేశాల్లో గ్రీన్ ఎనర్జీ ప్లాంట్‌లు ఏర్పాటు చేసే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఒప్పందం అనంతరం ప్రాజెక్టుల వారీగా సమీక్ష నిర్వహిస్తామని ఇరు పక్షాలకు లాభదాయకమైన ప్రాజెక్టులను ఎంపిక చేసి నిర్మాణం చేయడం జరుగుతుందన్నారు. 13 దశాబ్దాల సుదీర్ఘ చరిత్ర కలిగిన సింగరేణితో కలిసి నడవడం ఆనందంగా ఉందని అన్నారు. సింగరేణి డైరెక్టర్ ఈ అండ్ ఎం తిరుమలరావు, సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ఈడీ చిరంజీవులు, జీఎం (కోఆర్డినేషన్, మార్కెటింగ్) తాడబోయిన శ్రీనివాస్, జీఎం విశ్వనాథ రాజు తదితరులు పాల్గొన్నారు.



గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టు ఒప్పంద పత్రాలతో సీఎండి బలరామ్, అధికారులు

# గుర్తింపు సంఘం ఎన్నికల హామీల అమలుకు కృషి

**నస్పూర్, నవంబర్ 19, ప్రభాతవార్త**

గుర్తింపు సంఘం ఎన్నికల సందర్భంగా కార్మికులకు ఇచ్చిన హామీల అమలుకు కృషి చేస్తున్నామని, భవిష్యత్తులో కార్మికులంతా ఏఐటీయూసీకి మద్దతుగా ఉండి సమస్యల పరిష్కారంలో భాగస్వాములు కావాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర అధ్యక్షులు, వేజ్ బోర్డు శాశ్వత సభ్యులు వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. బుధవారం శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్సార్పీ 1 గని పై ఏర్పాటుచేసిన గేట్ మీటింగ్ కు గుర్తింపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, ఏఐటీయూసీ కృషి ఫలితంగానే ఎస్సార్పీ 1, ఆర్.కె న్యూ టెక్ భూగర్భ గనుల జీవితకాలం పెంపు దిశగా అధికారులు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. గత గుర్తింపు కార్మిక సంఘం పైరవీలకే పరిమితమై 10 సంవత్సరాల కాలంలో స్ట్రక్చర్ సమావేశాలు నిర్వహించకపోవడంతో కార్మికుల సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. ఏఐటీయూసీ గెలిచిన వెంటనే ఛైర్మన్ స్థాయి, డైరెక్టర్ (పా) స్థాయి స్ట్రక్చర్ సమావేశాలను ఏర్పాటు చేసి, గుర్తింపు ఎన్నికల హామీల అమలుకై కృషి చేస్తున్నామన్నారు. కారుణ్య నియామకాల్లో డిపెండెంట్‌ల వయస్సు 35 సంవత్సరాల నుంచి 40 సంవత్సరాలకు పెంచడానికి ఒప్పించడం జరిగిందని, ప్రమాదవశాత్తు కార్మికుడు చనిపోతే కోటి రూపాయలు ఎక్స్గ్రేషియా ఇచ్చుటకు, హైదరాబాద్ లో కార్పొరేట్ ఆసుపత్రి నిర్మాణానికి యాజమాన్యాన్ని ఒప్పించినట్లు, సర్ఫేస్ జనరల్ మజ్దూర్‌ల ఎంపిక ప్రక్రియ ఎలాంటి అవకతవకలు లేకుండా పారదర్శకంగా జరగడానికి కృషి చేసినట్లు పేర్కొన్నారు. ఛైర్మన్ స్థాయి స్ట్రక్చర్ సమావేశంలో కార్మికులకు సొంత ఇంటి పథకం అమలు చేయాలని యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లి కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని, కమిటీలో గుర్తింపు కార్మిక సంఘం నుండి ఒకరు కమిటీలో ఉండేందుకు యాజమాన్యం అంగీకరించిందని అన్నారు. గుర్తింపు సంఘం డిమాండ్ మేరకు ఈనెల మెడికల్ బోర్డు నిర్వహించాడనికి యాజమాన్యం అంగీకరించినట్లు, గనులు, డిపార్ట్మెంట్ లలో కార్మికులకు కబోర్డులు, లాకర్స్ ఏర్పాటు చేయడానికి త్వరలో సర్క్యులర్ జారీ అవుతుందని తెలిపారు. 150 మస్టర్ల విషయంలో కార్మికులపై ఎలాంటి ఒత్తిడి లేకుండా పాత విధానమే కొనసాగించడానికి యాజమాన్యాన్ని ఒప్పించామన్నారు. వచ్చే ఏడాది జనవరి నుంచి గోదావరిఖని ఆసుపత్రిలో క్యాతలాబ్ సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కందికట్ల వీరభద్రయ్య, ముష్కె సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎస్కె బాజీ సైదా, సహాయ కార్యదర్శి మోతుకూరి కొమురయ్య, సంయుక్త కార్యదర్శి రాచర్ల చంద్రమోహన్, జీఎం కమిటీ చర్చల ప్రతినిధి బద్రి బుచ్చయ్య, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్, ఫిట్ కార్యదర్శిలు దాడి రాజయ్య, మోతే లచ్చన్న, మురళి చౌదరి, సారయ్య, నాయకులు రాజ్ కుమార్, అనంత రెడ్డి, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

# యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూలుకు కేటాయించిన స్థలం పరిశీలన

**విశ్వసముద్ర కన్స్ట్రక్షన్స్‌కంపెనీ జీఎం మహీధర్**

**బెల్లంపల్లి, నవంబర్ 19, ప్రభాతవార్త**



యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి బెల్లంపల్లిలో కేటాయించిన ప్రభుత్వ స్థలాన్ని విశ్వసముద్ర కన్స్ట్రక్షన్ కంపెనీ జనరల్ మేనేజర్ టీ. మహీధర్ బుధవారం టీజీఈడబ్ల్యూఐడీసీ అసిస్టెంట్ ఇంజనీర్ గుండేటి వినయ్ కుమార్‌తో కలిసి పరిశీలించారు. పట్టణంలోని శాంతిఖని సుభాష్ నగర్ బస్తీల మధ్య రెవెన్యూ శాఖ కేటాయించిన 25 ఎకరాల స్థలాన్ని జీఎం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రశాంతమైన వాతావరణం నీటి లభ్యతగల అనువైన స్థలాన్ని కేటాయించడంతో ఈ ప్రాంతంలో విద్యాభివృద్ధికి దోహదపడుతుందన్నారు. బెల్లంపల్లితో పాటు దండేపల్లి మండలం రెబ్బెనపల్లి, చెన్నూరు మండలం సోమనపల్లి గ్రామాల్లో సైతం తమ కంపెనీ ఆధ్వర్యంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణ పనులను త్వరలో చేపట్టనున్నట్లు జీఎం తెలిపారు. ఈ మేరకు పాఠశాలలకు కేటాయించిన స్థలాలను పరిశీలించినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా ఈ పాఠశాలలను నిర్మిస్తామని ఆయన వివరించారు. ఆయన వెంట విశ్వముద్ర కన్స్ట్రక్షన్ కంపెనీ క్వాలిటీ కంట్రోల్ ఆఫీసర్ సుదర్శన్ తదితరులు ఉన్నారు.

# ప్రతి మహిళకు చీర అందించాలి

(మొదటిపేజీ తరువాయి)

వ్యవహరిస్తారని, ప్రతి మండలానికి ప్రత్యేక అధికారుల ద్వారా గ్రామ సమాఖ్య సభ్యుల భాగస్వామ్యంతో చీరల పంపిణీ చేపడతామని తెలిపారు. జిల్లా మహిళా సమాఖ్య గౌరవ అధ్యక్షురాలు శ్రీదేవి మాట్లాడుతూ ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకుని మహిళలకు ఏకరూప చీరలు పంపిణీ చేయడం మహిళల గౌరవాన్ని పెంపొందిస్తుందని తెలుపగా రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, స్పెషల్ కలెక్టర్ జాస్తిన్ జోల్, జిల్లా సమాఖ్య, మండల సమాఖ్య సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన మంత్రి వివేక్

(మొదటిపేజీ తరువాయి)

ప్రాంతానికి చెందిన దూలం కనకయ్య గౌడ్ సతీమణి అనారోగ్యంతో మరణించడం వంటి సంఘటనల నేపథ్యంలో మంత్రి కుటుంబ సభ్యులను ఆత్మీయంగా పరామర్శించి వారి దుఃఖంలో భాగమయ్యారు. అలాగే అనారోగ్యంతో చికిత్స పొందుతున్న కాంగ్రెస్ నాయకుడు నోముల రమేష్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఆకుదారి శ్రీనివాస్లను మంత్రి వ్యక్తిగతంగా కలిసి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్శన కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సుదర్శన్, బత్తుల రమేష్, పుల్లూరి లక్ష్మణ్, గుడ్ల రమేష్, మాయ తిరుపతి, సట్ల సంతోష్, సోతుకు ఉదయ్, ఆకారం రమేష్, బండి శంకర్ గౌడ్, ఏండీ జేమిల్, సుకూర్, మంకు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి కేసులో ఇద్దరు అరెస్టు

(మొదటిపేజీ తరువాయి)

అడ్డూరి జగన్, జంగంపల్లి ప్రశాంత్ అనే ఇద్దరు యువకులు మాదారం వన్ ఇంక్లైన్ సమీపంలో గంజాయి తీసుకు వస్తున్నట్లు సమాచారం తెలిసిందన్నారు. వెంటనే మాదారం ఎస్సై సౌజన్య సిబ్బందితో కలిసి అక్కడికి వెళ్లి ఆ ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించారు. ఆ ఇద్దరు వ్యక్తుల నుండి 120 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి అరెస్టు చేయడం జరిగిందన్నారు . ఎక్కడైనా గంజాయి విక్రయిస్తున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని సిఐ తెలిపారు.

# కేరళ లక్కీ డ్రా పేరుతో భారీ సైబర్ మోసం

(మొదటిపేజీ తరువాయి)

4,999 రూపాయలు చెల్లించాలని ఒత్తిడి చేయడంతో బాధితుడు ఆ మొత్తాన్ని పంపించాడు. తర్వాత కూడా వరుసగా 10 వేల రూపాయలు, 20 వేల రూపాయలు, అలాగే మరిన్ని విడతలుగా 9,500 రూపాయలు, 9 వేల రూపాయలు పంపాలని మోసగాళ్లు ఒత్తిడి చేశారు. గెలుపు మొత్తంపై నమ్మకంతో బాధితుడు ఈ చెల్లింపులు కూడా చేశాడు. చివరగా 7,799 రూపాయలు పంపడంతో మొత్తం 56,299 రూపాయలు మోసగాళ్ల ఖాతాలోకి వెళ్లిపోయాయి.

## పోలీసుల హెచ్చరిక.. ప్రజలకు కీలక సూచనలు



ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని, ఇటువంటి మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తప్పనిసరి అని మందమర్రి ఎస్.ఐ. రాజశేఖర్ తెలిపారు. ప్రజలకు ఆయన ఇచ్చిన సూచనలు ఇలా ఉన్నాయి. లాటరీ, బహుమతి మెసేజీలను నమ్మవద్దు: గుర్తు తెలియని నంబర్ల నుంచి వచ్చే లాటరీ గెలిచారు అనే సందేశాలు 100 మోసపూరితమైనవే. ఫీజుల పేరుతో డబ్బు చెల్లించవద్దు: బహుమతి కోసం ప్రాసెసింగ్ ఫీజు, ట్యాక్స్, ట్రాన్స్‌పోర్ట్ ఛార్జీలు అడిగితే అవి మోసం అని అర్థం చేసుకోండి. వ్యక్తిగత సమాచారం రహస్యంగా ఉంచండి: బ్యాంక్ వివరాలు, ఓటిపి, పిఐఎన్, సివివి వంటి వివరాలను ఎవరికీ ఇవ్వకండి. ఇలాంటి సైబర్ మోసాలు చోటుచేసుకున్న వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930కు ఫిర్యాదు చేయాలని ఎస్ఐ రాజశేఖర్ పిలుపునిచ్చారు.

# విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

*** జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా ఇన్చార్జి విద్యాధికారి దీపక్ తివారి**



ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి



వివరాలు అడిగి తెలుసుకుంటున్న జిల్లా అదనపు కలెక్టర్

కాగజ్‌నగర్ రూరల్, నవంబర్ 19, ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా ఇన్చార్జి విద్యాధికారి దీపక్ తివారి అన్నారు. బుధవారం జిల్లాలోని కాగజ్‌నగర్ మండలం దంతన్‌గూడ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలను సందర్శించి విద్యా బోధన తీరు, వసతుల కల్పన, మధ్యాహ్న భోజనం నాణ్యత, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించాలని, మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందిస్తూ వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఉపాధ్యాయులు విద్యా బోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని, విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరిచేందుకు కృషి చేయాలని తెలిపారు. విద్యార్థినుల భద్రతపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, వసతి గృహ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. నిర్మాణ నాణ్యతలో రాజీ లేకుండా పనులు చేపట్టాలని, అర్హులైన లబ్ధిదారులకు కేటాయించిన ఇందిరమ్మ ఇండ్లు త్వరగా పూర్తి అయ్యేలా పనులు వేగవంతం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నిర్దేశిత విస్తీర్ణంలో ఇల్లు నిర్మించుకునేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని, పనుల పురోగతి నివేదికను ఎప్పటికప్పుడు సమర్పించాలని తెలిపారు. సంక్షేమ, అభివృద్ధి పనులను అధికారులు సమన్వయంతో పనిచేసి సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజేందర్, మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్, ఇంజనీరింగ్ ఏఈ గిరీష్‌కుమార్, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ప్రత్యేక అధికారి రమాదేవి, ప్రధానోపాధ్యాయులు ఇమాయత్ అలీ, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బిసి రిజర్వేషన్ కోసం ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం

ఆసిఫాబాద్, నవంబర్ 19, ప్రభాతవార్త:

బిసి రిజర్వేషన్ కోసం ఉద్యమాన్ని రానున్న రోజుల్లో మరింత ఉధృతం చేస్తామని బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ రూపునార్ రమేష్ హెచ్చరించారు. బుధవారం జిల్లా కేంద్రంలో స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం కేంద్రంపై ఒత్తిడి చేయడంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమయిందని మండిపడ్డారు. రిజర్వేషన్ అమలు కోసం కేంద్ర ప్రభుత్వంపై పోరాడాల్సిన కాంగ్రెస్ పార్టీ వెనుకడుగు వేస్తుందని విమర్శించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ బీసీ రిజర్వేషన్ల చట్టానికి ఆమోదం తెలుపకుండా బీసీలకు అన్యాయం చేస్తుందని, కేంద్రంపై పోరాడాల్సిన రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ వెనుకడుగు వేయడం సిగ్గుచేటన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ వద్ద ఉదయం 10 గంటలకు నిర్వహించనున్న శాంతియుత రాస్తారోకోను బీసీలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. డిసెంబర్ 1 నుండి జరిగే పార్లమెంట్ సమావేశాలను వేదికగా చేసుకొని కాంగ్రెస్ పార్టీ కేంద్రంపై పోరాడాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే రిజర్వేషన్ల చట్టాన్ని పార్లమెంట్లో రాజ్యాంగ సవరణ చేసి ఆమోదించాలని కోరారు. ఈ సమావేశంలో బిసి జేఏసి జిల్లా కో కన్వీనర్ ఆవిడపు ప్రణయ్, నాయకులు సాయికృష్ణ, సంజీవ్, మారుతి, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బిసి జేఏసి జిల్లా చైర్మన్ రూపునార్ రమేష్

## బాలికల ఆరోగ్యంపై దృష్టి

*** కస్తూరిబా పాఠశాలలో వైద్య శిబిరం**

పెంచికల్ పేట్, నవంబర్ 19, ప్రభాతవార్త:



విద్యార్థినిలకు ఆరోగ్యపరీక్షలు నిర్వహిస్తున్న వైద్యుడు

మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలిక పాఠశాలలో బుధవారం స్పెషల్ ఆఫీసర్ కవిత ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యుడు డాక్టర్ సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. విద్యార్థునుల ఆరోగ్య పరిస్థితులను పరిశీలిస్తూ హిమోగ్లోబిన్, బరువు, ఎత్తు, కంటి పరీక్షలు, సాధారణ ఆరోగ్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి మందులను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సతీష్ రెడ్డి మాట్లాడుతూ బాలికల ఆరోగ్యం ప్రాధాన్యమైందని పాఠశాలలో వైద్య శిబిరాలు తరుచు నిర్వహించడం ద్వారా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ అనర్ధి, ఫార్మాసిస్టు రమేష్, ఏఎన్ఎంలు భాగ్యలక్ష్మి, సిరివెన్నెల తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్

కాగజ్‌నగర్, నవంబర్ 19, ప్రభాతవార్త :



చెక్కును అందజేసిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్

కాగజ్‌నగర్ పట్టణంలోని ఎమ్మెల్సీ దండే విఠల్ నివాసంలో పెంచికలపేట్ గ్రామానికి చెందిన సుంకరి భాగ్య, కాగజ్‌నగర్‌కు చెందిన సమీర్, పోతరాజుల కవితలకు సీఎం సహాయనిధి చెక్కును ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ సీఎం సహాయనిధి పథకం వల్ల పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు. ఆపద సమయంలో సంజీవినీలా పని చేస్తోందని పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



పదోన్నతి పరీక్షలకు హాజరైన ఈపి ఆపరేటర్లతో అధికారులు

## ఈపి ఆపరేటర్ల పదోన్నతుల కోసం పరీక్షలు

తాండూర్, నవంబర్ 19, ప్రభాతవార్త :

బెల్లంపల్లి ఏరియాలోని ఖైరిగూడ వద్ద బెల్లంపల్లి రీజియన్ (శ్రీరాంపూర్, బెల్లంపల్లి, మందమర్రి) పరిధిలో ఈపి ఆపరేటర్ పదోన్నతుల కోసం బుధవారం అధికారులు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించారు. డి గ్రేడ్ నుండి సి గ్రేడ్ పదోన్నతి కోసం 9 మంది, సి గ్రేడ్ నుండి బి గ్రేడ్ పదోన్నతి కోసం 38 మంది ఈపీ ఆపరేటర్లు పరీక్షలకు హాజరయ్యారు. కార్యక్రమంలో సెలెక్షన్ కమిటీ చైర్మన్ ఎస్ఓటు జి రాజమల్లు, కార్పొరేట్ మెంబర్‌గా (డీజీఎం పర్సనల్ (శ్రీరాంపూర్ ఏరియా)అనిల్ కుమార్, ప్రాజెక్ట్ ఇంజనీర్ వీరన్న, పర్సనల్ హెచ్ఓడి మండల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏఎస్ఐ ఉస్మాన్ అలీ

## రోడ్డు భద్రతపై పోలీసు కళాబృందం ఆటపాట

తాండూర్, నవంబర్ 19, ప్రభాతవార్త :

మండలంలోని ఐబీ చౌరస్తాలో బుధవారం రోడ్డు భద్రత నియమాలపై పోలీసు కళాజాత బృందం కళాకారులు ఆటపాటలతో ప్రజలు, డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఏఎస్ఐ ఉస్మాన్ అలీ మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమాలపై నిర్లక్ష్యం చేస్తే ప్రమాదాలు జరగడమే కాకుండా నిండు ప్రాణాలు పోతాయని, వారి కుటుంబాలు రోడ్డున పడతాయన్నారు. రోడ్డు భద్రత నియమాలు పాటించడం అందరి బాధ్యత అన్నారు. కార్యక్రమంలో కళాకారులు టీం లీడర్ సల్లూరి కిష్టయ్య, కొప్పర్తి సురేందర్, బీర్పూర్ శ్రీనివాస్, కొప్పర్తి రవిందర్, కుమ్మరి శ్రావణ్ కుమార్, గొల్లపల్లి శిరీష, వావిలాల నాగలక్ష్మి, కాసిపేట సంతోష్, లింగంపల్లి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## బాలల కోసం ప్రత్యేక చిత్రాల ప్రదర్శన

ఆసిఫాబాద్, నవంబర్ 19, ప్రభాతవార్త:



జిల్లాలో బాలల కోసం సినిమా థియేటర్లలో పిల్లల చిత్రాల ప్రత్యేక ప్రదర్శన చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 31 వరకు ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు జిల్లాలోని సినిమా థియేటర్లలో పాఠశాలల విద్యార్థుల కొరకు ప్రత్యేక చిత్ర ప్రదర్శన చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకురూ. 25, పట్టణ ప్రాంతాలలో రూ. 30 టికెట్ ధర నిర్ణయించడం జరిగిందన్నారు. థియేటర్ల పరిధిలోని అన్ని పాఠశాలలు తమ విద్యార్థులకు చిత్ర ప్రదర్శన తిలకించేలా చర్యలు తీసుకోవాలని, 3 రోజుల ముందుగా పాఠశాలల యాజమాన్యాలకు సమాచారం అందించడం జరుగుతుందని తెలిపారు. పోలీస్, విద్య, రెవెన్యూ శాఖల అధికారులు, సంబంధిత అధికారులు పాఠశాలల విద్యార్థులు బాలల చిత్రాలను తిలకించేందుకు తమ వంతు సహకారం అందించాలని తెలిపారు.

## రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా భగవంత్‌రావు ఎన్నిక

పెంచికల్ పేట్, నవంబర్ 19, ప్రభాతవార్త:



మండలంలోని లోడ్పల్లి గ్రామానికి చెందిన దిశా మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఆత్రం భగవంత్ రావు మంగళవారం జోడేఘాట్ లో జరిగిన ఉపాధ్యాయ సంఘం సమావేశంలో ఆదివాసీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఎన్నుకోబడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పని చేస్తానని, పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తానని తెలిపారు.

# ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

## ఇందిరమ్మ రాజ్యంలోనే దేశ అభివృద్ధి: ఎమ్మెల్యే

**ఉట్నూర్, నవంబర్ 19, ప్రభాతవార్త**

ఇందిరమ్మ రాజ్యంలోనే దేశ అభివృద్ధి అభివృద్ధి జరిగిందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇందిరాగాంధీ 108వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఇందిరమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ దేశంలో అనేక సంస్కరణలు ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్నప్పుడే జరిగాయని, మొదటి మహిళా ప్రధానిగా ఆమె దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయం అన్ని కొనియాడారు. ప్రజా ప్రభుత్వంలో మహిళా సాధికారత దిశగా అనేక పతకాలు మొదలు పెట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జైనూర్, ఇంద్రవెల్లి, ఎఎంసి ఛైర్మెన్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

**సారంగాపూర్, నవంబర్ 19, ప్రభాతవార్త:**

ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరా మహిళాశక్తి కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ కోటి చీరల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ మేరకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ప్రభుత్వం పూర్తి చేసినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. మండలంలోని పలు గ్రామాలలో జయంతి వేడుకలు నిర్వహించగా, కౌట్ల(బి) గ్రామంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ఆట్ల పోతారెడ్డి ఆధ్వర్యంలో ప్రథమ విడతగా 36 మంది ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు చీరలను పంపిణీ చేశారు. అంతకుముందు ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి ఇందిరమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ఆట్ల పోతారెడ్డి మాట్లాడుతూ, దేశ తొలి మహిళా ప్రధానమంత్రి ఇందిరాగాంధీ ప్రజాస్వామ్య బద్ధమైన పాలనను బలోపేతం చేసి, భూస్వామ్య వ్యవస్థ నిర్మూలన, బ్యాంకుల జాతీయకరణ వంటి చారిత్రక నిర్ణయాలతో దేశ అభివృద్ధికి పునాది వేశారని పేర్కొన్నారు. అనంతరం నిర్మల్ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లారెడ్డి మాట్లాడుతూ ఇందిరాగాంధీ ప్రవేశపెట్టిన పథకాలతోనే దేశ అభివృద్ధి సాధ్యపడిందని అన్నారు. పేద ప్రజలకు కూడు–గూడు ప్రసాదించాలని కలగన్న ఆమె, విద్యా–వైద్య సౌకర్యాలను అందుబాటులోకి తేవడమే ప్రధాన లక్ష్యమని గుర్తుచేశారు. మార్కెట్ కమిటి ఛైర్మన్ అబ్దుల్ ఆది మాట్లాడుతూ పేదల కోసం ఇందిరాగాంధీ చేసిన సేవలు మరువలేనివని, ఆమె నిజమైన పేదల పెన్నిధి అని అభివర్ణించారు. చీరల పంపిణీ కార్యక్రమం రెండు విడతలుగా నిర్వహించనున్నారని, మొదటి దశ బుధవారం నుండి డిసెంబర్ 9 వరకు గ్రామీణ ప్రాంతాల్లో, రెండో దశ మార్చి 1 నుండి మార్చి 8 వరకు పట్టణ ప్రాంతాల్లో పంపిణీ పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. సిరిసిల్ల చేనేత కార్మికులు ఇప్పటికే 55 లక్షల చీరలను తయారు చేయగా, మరో 5 లక్షల చీరలు త్వరలో సిద్ధం కానున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పీసీసీ జనరల్ సెక్రెటరీ ఏంబడి రాజేశ్వర్, మాజీ సర్పంచ్ యశోద పోతారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ సాయన్న, మండల పార్టీ అధ్యక్షుడు బోల్లోజీ నర్సయ్య, నాయకులు నవీన్ రెడ్డి, గోవింద్ రెడ్డి, అడెల్లి పోచమ్మ ఆలయ డైరెక్టర్ భోజన్న, శంకర్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

**వేమనపల్లి, నవంబర్ 19, ప్రభాతవార్త**

పేదల అభ్యున్నతికి, దేశ సమగ్రత కోసం పాటుపడిన ఉక్కు మహిళ మాజీ ప్రధాని, భారతరత్న ఇందిరా గాంధీ అని మాజీ జడ్పీటీసీ ఆర్ సంతోష్ కుమార్ అన్నారు. బుధవారం ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా నీల్వాయి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ సాబీర్ అలీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేకు కట్ చేసి, స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశసేవకు తన జీవితాన్నే అంకితం చేసిన ఉక్కు మహిళ, దేశ ప్రథమ మహిళా ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరాగాంధీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముల్కల్ల సత్యనారాయణ, ఆకుల లింగాగౌడ్, కుర్రు వెంకటేశం, ఒడిల రాజన్న, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

**రామకృష్ణాపూర్, నవంబర్ 19,ప్రభాతవార్త**

పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారతదేశ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి జయంతిని వేడుకగా కొనసాగించారు. ఈ సందర్భంగా మాట్లాడిన నేతలు ఉక్కు మహిళ ఇందిరా గాంధీ దేశాభివృద్ధికి చేసిన సేవలను స్మరించుకున్నారు. ముఖ్యంగా గరీబీ హఠావో వంటి పథకాల ద్వారా సామాన్యుడి జీవితంలో వెలుగులు నింపారని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలిగిరి కనకరాజు, పుల్లూరి కళ్యాణ్‌తో పాటు పలు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**లక్షెట్టిపేట, నవంబర్ 19, ప్రభాతవార్త**

లక్షెట్టిపేట మున్సిపాలిటీ, మండల కాంగ్రెస్ పార్టీ నేతలు స్థానిక ఐబీ గెస్ట్ హౌస్‌లో ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఘనంగా వేడుకలు జిల్లా ఉపాధ్యక్షులు చింత అశోక్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించరు.. నేతలు ముందుగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తదనంతరం నాయకులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు అరటిపండ్లు, బ్రెడ్ పంపిణీ చేస్తూ సామాజిక సేవకు ముందుకొచ్చారు. అవసరంలో ఉన్నవారికి సాయం చేయడం నిజమైన కర్తవ్యమని తెలియజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, ఇందిరా గాంధీ భారతదేశంపై చెరగని ముద్ర వేసిన నాయకురాలు ఆమె తీసుకున్న నిర్ణయాలు దేశాభివృద్ధికి దిశగా ముందుకు నడిపించాయి. భారతీయ మహిళలకు ప్రాతినిధ్యం వహించిన తొలి ప్రధానమంత్రి, ఆయరన్ లేడీగా దేశాన్ని ఎంతో ఆధునీకరించిన నేతగా, సమాజం కోసం, పేద ప్రజల కోసం ఎంతో కృషి చేసిన మార్గదర్శకురాలు ఇందిరా గాంధీ. ఆమె జీవితం నుండీ అందరూ స్ఫూర్తి పొందాలి అని తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఆర్టియే మెంబెర్ అంకతి శ్రీనివాస్, మండల అధ్యక్షులు పింగళి రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నలిమేలా రాజు,మండల యూత్ అధ్యక్షులు బొప్పు సుమన్, మాజీ ఎంపీటీసీ మడిపెల్లి స్వామి, మున్సిపల్ వార్డ్ అధ్యక్షులు రవీందేర్, హాజీ, సుగుణకర్, రాజమోళి, నర్సింమ చారి, దుమ్మని సత్యం కార్యాకర్తలు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే



మాట్లాడుతున్న బార్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లారెడ్డి



**మంచిర్యాల, నవంబర్ 19, ప్రభాతవార్త**

మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మంచిర్యాల జిల్లా డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ఆదేశాల మేరకు మంచిర్యాల జిల్లా కేంద్రంలోభారత మాజీ ప్రధాని, భారతరత్న ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మంచిర్యాల కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి

**- ఎంపీడీవో కుమారస్వామి**

**వేమనపల్లి, నవంబర్ 19, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తిచేయాలని ఎంపీడీవో కుమారస్వామి సూచించారు. బుధవారం కల్లంపల్లి గ్రామపంచాయతీలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల తీరును పరిశీలించారు. గ్రామపంచాయతీలో పర్యటించి నర్సరీలో సీట్ డేబ్లింగ్ చేయాలని, హరితవనాలు ప్లాంటేషన్ లోని మొక్కలను పరిశీలించి పలు సూచనలు చేశారు. వీరితో ఏపీఓ మహేశ్వర్ రెడ్డి, ఈసీ మధుకర్, పంచాయతీ కార్యదర్శి సుదర్శన్, ఫీల్డ్ అసిస్టెంట్ సంజీవ్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# ఝాన్సీ లక్ష్మీబాయిని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలి



విద్యార్థినికి బహుమతి అందజేస్తున్న ఎంపీడీవో శ్రీనివాస్



పూలమాల వేస్తున్న దృశ్యం

**తాండూర్, నవంబర్ 19,ప్రభాతవార్త:**

విద్యార్థులు ఝాన్సీ లక్షీ ్మబాయిని ఆదర్శంగా తీసుకోవాలని ఎంపీడీవో శ్రీనివాస్ అన్నారు. ఝాన్సీ లక్ష్మీబాయి 197వ జయంతి పురస్కరించుకొని నారీ యువశక్తి ఫోరం ప్రధాన కార్యదర్శి చిలుముల శ్రీకృష్ణదేవరాయలు ఆధ్వర్యంలో బుధవారం తంగళ్ళపల్లి హై స్కూల్ విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఝాన్సీ లక్ష్మీబాయి చరిత్రను తెలుసుకోవాలని, చరవాణికి దూరంగా ఉండాలని సూచించారు. ఉపన్యాస పోటీలో సిహెచ్. అంజన శ్రీ (కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం)ప్రథమ స్థానం, ఫర్హాన (జడ్పిహెచ్ఎస్ తంగళ్ళపల్లి) ద్వితీయ స్థానం, బి. సంజ (సెయింట్ థెరిస్సా హై స్కూల్) తృతీయ స్థానం సాధించారు. వ్యాసరచన పోటీలో తేజస్విని (జడ్పిహెచ్ఎస్ తాండూర్) ప్రథమ స్థానం, గురుప్రియ (జడ్పీహెచ్ఎస్ అచ్చలాపూర్) ద్వితీయ స్థానం, బి. శ్రీ(కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం) తృతీయ స్థానంసాధించారు. విజేతలకు ఎంపిడిఓ శ్రీనివాస్, ఎంఈఓ మల్లేశం, బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఏవో సుష్మ, కేజీబీవీ ఎస్ఓ కవిత, మంచిర్యాల జిల్లా డిసిసి ఉపాధ్యక్షుడు సూరం రవీందర్ రెడ్డి, నాయకులు చిలువేరు శేషగిరి, ఎలుక రాంచందర్, ఉపాధ్యాయులు ప్రకాష్, మీనా, స్వప్న, అశోక్, సాంబమూర్తి, శ్రీకాంత్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఆర్మీ జవాన్ దంపతుల ఆధ్వర్యంలో..

**మందమర్రి, నవంబర్ 19, ప్రభాతవార్త**

స్వాతంత్ర సమరయోధురాలు ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి వేడుకలను రిటైర్డ్ ఆర్మీ జవాన్ ప్రస్తుత సింగరేణి ఎస్ అండ్ పిసి ఉద్యోగి రాజేష్ ఫీహ్వేల్, రాణి ఫీహ్వేల్ దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మందమర్రి పట్టణంలోని సింగరేణి పాఠశాలలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఝాన్సీ లక్ష్మీబాయి చిత్రపటానికి పూలమాల వేసి కేక్ కట్ చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయులు జె. పురుషోత్తం మాట్లాడుతూ.... ఝాన్సీ లక్ష్మీబాయి 1828 వారణాసిలో మణికర్ణికా తంబేగా జన్మించారు. ఆమె భారత స్వాతంత్ర పోరాటంలో ముఖ్యమైన నాయకురాలని, చిన్నతనం నుంచి గుర్రపు స్వారీ కత్తి యుద్ధం నేర్చుకుని 1857 బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన భారత తిరుగుబాటులో ఆమె కీలక పాత్ర పోషించి ఆమె ధైర్యానికి దేశభక్తికి ప్రతికగా నిలిచారు. ఝాన్సీ రాణి చిన్నతనం నుండి దేశ స్వాతంత్రం కోసం పోరాడి 1858 జూన్లో మరణించారు. భారత దేశ చరిత్రలో ఒక వీరవనితగా స్వాతంత్ర సమరయోధురాలిగా గౌరవించబడిందని ఆమె ధైర్యం దూడ సంకల్పం నేటికీ అనేక మందికి ప్రేరణ నిస్తాయని, విద్యార్థులు పాఠశాల స్థాయి నుండి దేశభక్తిని పెంపొందించుకోవడంతో పాటు స్వాతంత్ర సమరయోధులను స్మరించుకోవలసిన అవసరం ఉందన్నారు. రాజేష్ ఫీహ్వేల్ మాట్లాడుతూ... విద్యార్థులు దేశభక్తి భావాన్ని పెంపొందించే లక్ష్యంతో పాఠశాలలో స్వతంత్ర సమరయోధులు, మహనీయుల జయంతి, వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎం జీవన్, దేవమ్మ, అనుపమ, రూపాలత, ఆశాజ్యోతి, రవీందర్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



పిఓను సన్మానింస్తున్న సుగుణక్క

## ఐటీడీఏ పిఓను కలిసిన సుగుణక్క

**ఉట్నూర్, నవంబర్ 19, ప్రభాతవార్త:**

నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఉట్నూర్ ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ యువరాజ్ మర్మట్‌ను టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ ఆత్రం సుగుణక్క బుధువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆదివాసి, గిరిజన ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఇద్దరూ విస్తృతంగా చర్చించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో తాగునీరు, రహదారుల అభివృద్ధి, గిరిజన గుడాల్లో ఉన్న మౌలిక వసతుల లోపాలపై ఆత్రం సుగుణక్క పీఓ దృష్టికి తీసుకువచ్చారు. ఏజెన్సీ ప్రాంత ప్రజల మోలిక అవసరాల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ఏజెన్సీ అభివృద్ధిలో వేగం పెంచాలని ఆమె కోరారు. సుగుణక్క వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు జాదవ్ సునీల్, విజయ, రాజేశ్వరి, పద్మ, జయమ్మ, విజయలక్ష్మి, అభిషేక్ తదితరులు ఉన్నారు.



## పలు కుటుంబాలను పరామర్శించిన ఆడే గజేందర్

**బజార్‌హత్నూర్, నవంబర్ 19, ప్రభాతవార్త:**

మండలంలోని పలు కుటుంబాలను బోథ్ నియోజకవర్గ ఇన్చార్జి ఆడే గజేందర్ బుధవారం పరామర్శించారు. దిగ్నూర్ గ్రామానికి చెందిన కేంద్రే మురళి మొక్క తల్లి, బజార్‌హత్నూర్‌లో ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మరణించిన చెవుల రత్నమాల, భోస్రా గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సొంటకే లక్ష్మణ్, కాండ్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కుడ్మెత గంగారం ఇటీవలే మరణించారు. అదేవిధంగా కాండ్లీ గ్రామానికి చెందిన రాథోడ్ సునీల్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఆడే గజేందర్ వారి వారి ఇంటికెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట మండల అధ్యక్షుడు జెల్కే పాండురంగ్, ఉప అధ్యక్షుడు రాథోడ్ నందు, పాక్స్ డైరెక్టర్ గవ్వల రాజు యాదవ్, నాయకులు బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోరెడ్డి నారాయణ, ఆత్మ డైరెక్టర్లు పసుపు రమణ, కనిందే మాధవ్, నాయకులు జంగు బాపు, కళ్ళెం విఠల్, సల్మాన్, దేవేందర్, సూర్యవంశీ పండురంగ్, రాథోడ్ రమేష్, రాంకిషన్, జెల్కే ముకుంద్ తదితరులు ఉన్నారు

## మత్తు పదార్థాలను నిర్మూలించాలి

**సారంగాపూర్, నవంబర్ 19, ప్రభాతవార్త:**

గంజాయి ఇతర మత్తు పదార్థాలకు బానిసైతే జీవితాలు నాశనం అవుతాయని వీటిని నిర్మూలనకు అందరూ బాధ్యత వహించాలని ఎంఈఓ మహేందర్ అన్నారు. బుధవారం మండలంలోని కౌట్ల(బి) జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఆయన విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించాడు. "నషా ముక్ భారత్" లో భాగంగా మత్తు పదార్థాలు తీసుకోవడం హానికరం, విక్రయిస్తే కఠినమైన శిక్షలు ఉంటాయని తెలిపారు. ప్రతి ఒక్కరు మత్తు పదార్థాలను నిరోధించడంలో తమ వంతుగా యువతను చైతన్యం తీసుకురావడం జరుగుతుందని అన్నారు. అందరం మత్తు పదార్థాలకు దూరంగా ఉంటాం, ఏవరి నైనా మనిపిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ విద్యార్థి యువత మత్తు పదార్థాలకులోనై జీవితాలు నాశనం చేసుకుంటున్నారని కొన్ని కుటుంబాలు రోడ్డు పాలైతున్నాయని వీటిని మనం గ్రహించి ఎవరైనా మత్తు పదార్థాలు స్వీకరిస్తే వారిని మాన్పించడానికి మనతో సాధ్యమైనంత వరకు కృషి చేయాలని తెలిపారు. పిల్లలు మీరు మీ చుట్టు పరిసర ప్రదేశాలలో మత్తు పదార్థాలను విక్రయించిన వారిని విక్రయించకూడదు అని చెప్పాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## మందమర్రి లారీ అసోసియేషన్ అధ్యక్షుడిగా బొద్దున ఓం ప్రకాష్ ఘన విజయం

### - నాలుగోసారి పదవిని చేపట్టిన ఓం ప్రకాష్!

**మందమర్రి, నవంబర్ 19, ప్రభాతవార్త**

మందమర్రి పట్టణ లారీ ఓనర్ అసోసియేషన్ ఎన్నికల్లో బొద్దున ఓం ప్రకాష్ ఘన విజయాన్ని సాధించారు. అసోసియేషన్ అధ్యక్షుడిగా ఆయన విజయవంతంగా గెలుపొందడం ఇది నాలుగోసారి కావడం విశేషం. గతంలో మూడుసార్లు అధ్యక్ష పదవిని చేపట్టి, అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేసిన ఓం ప్రకాష్ గారు, మరోసారి సభ్యుల సంపూర్ణ విశ్వాసాన్ని గెలుపొందించారు. అఖండ విజయం సాధించిన బొద్దున ఓం ప్రకాష్‌ని మందమరి మార్కెట్ వాకర్ టీం అసోసియేషన్ సభ్యులు, ఇతర ప్రముఖులు కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువాలు కప్పి, ప్రేమపూర్వక జ్ఞాపికను (బొకేను) అందజేశారు. ఈ కార్యక్రమంలో మందమర్రి మార్కెట్ వర్కర్స్ టీమ్స్ అసోసియేషన్ సభ్యులు, నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఓం ప్రకాష్ మాట్లాడుతూ... తనపై విశ్వాసం ఉంచి నాలుగోసారి అధ్యక్ష పదవిని కట్టబెట్టిన సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. "నేను ఎప్పుడూ మీ అందరికీ వెన్నంటి అంటూనే ఉంటాను" అని ఆయన ఈ సందర్భంగా ఉద్ఘాటించారు. మన అసోసియేషన్ సభ్యులు ఎవరూ ఎలాంటి ఇబ్బందులు పడకుండా, వారి లారీలను మంచిగా, చక్కగా నడుపుకుంటూ ఆనందంగా జీవించాలని నా కోరిక. అసోసియేషన్ అభివృద్ధికి, సభ్యుల సంక్షేమానికి నా వంతు కృషి ఎప్పుడూ ఉంటుంది."ఈ ఎన్నికల విజయం మందమర్రి లారీ అసోసియేషన్‌లో కొత్త ఉత్సాహాన్ని నింపిందని సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వాకర్ టీం అసోసియేషన్ అందరూ పాల్గొన్నారు.



## స్మశాన వాటిక సాధన కమిటీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ

### - సంతకాల జాబితాను తహసిల్దార్‌కు అందించిన కమిటీ

**మందమర్రి, నవంబర్ 19, ప్రభాతవార్త**




మంచిర్యాల జిల్లా, మందమర్రి పట్టణంలోని యాపల్ అంగడి బజార్, పాత బస్టాండ్ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న తీవ్ర సమస్య అయిన స్మశాన వాటిక లేమిపై ఖిస్మశాన వాటిక సాధన కమిటీఖి బుధవారం రోజు సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. తమ ప్రాంతంలో స్మశానం లేకపోవడం వల్ల దశాబ్దాలుగా పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టమని తెలిపారు. ఏడు దశాబ్దాల సమస్య యాపల్ అంగడి బజార్, పాత బస్టాండ్ పరిసర ప్రాంతాల ప్రజలు గత సుమారు 70 సంవత్సరాలుగా స్మశాన వాటిక లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గతంలో కేకేటు ప్రాంతం వద్ద ఉన్న స్థలాన్ని స్మశాన వాటిక కోసం ఉపయోగించారు. అయితే, ఇటీవల ఆ స్థలం కూడా కబ్జాకు గురి కావడంతో సమస్య మరింత జటిలమైంది. వెయ్యికి పైగా సంతకాలు సేకరప్రజలు ఈ దీర్ఘకాలిక సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు స్మశాన వాటిక సాధన. కమిటీ సభ్యులు వాడవాడలా తిరిగి, పాత బస్టాండ్ ప్రాంతంలో ప్రత్యేకంగా శిబిరం ఏర్పాటు చేసి సంతకాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో సుమారు 1000కి పైగా సంతకాలను స్వీకరించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఎమ్మార్వో కార్యాలయంలో వినతిసేకరించిన ఈ సంతకాలను ఎం. ఆర్. వో కార్యాలయంలో అందజేసి, సమస్య తీవ్రతను తెలియజేయాలని కమిటీ సభ్యులు నిర్ణయించుకున్నారు. స్మశాన వాటిక సాధన కమిటీ సభ్యులందరూ ఈ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని, ప్రజల నుంచి విస్తృత మద్దతు పొందారు. స్మశాన వాటిక కోసం తమ పోరాటాన్ని కొనసాగిస్తామని కమిటీ సభ్యులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్మశాన వాటిక సాధన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ పండుగలా జరపాలి

## - సీఎం రేవంత్ రెడ్డి

నిర్మల్ పట్టణం, నవంబర్ 19, ప్రభాతవార్త





రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని పండుగలా నిర్వహించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం మధ్యాహ్నం హైదరాబాదులోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం నుంచి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు, సీఎస్ రామకృష్ణారావు, జిల్లాల కలెక్టర్లు, మహిళా సంఘాల ప్రతినిధులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... భారత మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ 108వ జయంతి సందర్భంగా రాష్ట్రంలోని దాదాపు ఒక కోటి మంది మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. మహిళల ఉన్నతి - తెలంగాణ ప్రగతి పేరిట గ్రామీణ ప్రాంతాల్లో 65 లక్షల, పట్టణాలలో 35 లక్షల చీరలు పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. మహిళా సమాఖ్య సభ్యులు, 18 ఏళ్ల నిండిన ప్రతి మహిళకు చీరలు అందేలా అధికారులు కార్యాచరణ సిద్ధం చేయాలని సూచించారు. మహిళల ఆత్మగౌరవాన్ని పెంచే దిశగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని సీఎం పేర్కొన్నారు. వడ్డీ లేని రుణాలు, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, పెట్రోల్ బంకులు, సోలార్ ప్లాంట్ల నిర్వహణ, అమ్మ ఆధర్శ పాఠశాలలు వంటి పలు రంగాల్లో మహిళలకు అవకాశాలు కల్పిస్తున్నట్టు చెప్పారు. ఉచిత బస్సు ప్రయాణంతో పాటు అద్దె బస్సులు కేటాయించి మహిళలను యజమానులుగా మారుస్తున్నామని తెలిపారు. 2034 నాటికి కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యమని సీఎం ప్రకటించారు.. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాలో మహిళా సంఘాలకు సభ్యులైన ప్రతి మహిళతో పాటు 18 ఏళ్లు నిండిన అన్ని మహిళలకు చీరలు అందేలా విభాగాలు ప్రణాళికలురూపొందించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాకు 1,70,331 చీరలు కేటాయించగా, అందులో 1,14,681 చీరలు చేరుకున్నాయని, మిగతా 55,650 చీరలు త్వరలోనే అందనున్నాయని తెలిపారు. చీరలను సురక్షితంగా నిల్వ చేయాలని, నియోజకవర్గాల వారీగా ప్రత్యేక అధికారులను నియమించనున్నట్లు వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లో డిసెంబర్ 9లోపు పంపిణీ పూర్తి చేసి, పట్టణ ప్రాంతాల్లో మార్చి 1 నుండి 8 వరకు కార్యక్రమం నిర్వహించాలన్నారు. చీరలు పొందిన మహిళల వివరాలను ఫేస్ రికగ్నిషన్ ద్వారా నమోదు చేయాలని ఆదేశించారు. జిల్లాలో నిర్మాణంలో ఉన్న ఇందిరా మహిళా శక్తి భవనాన్ని త్వరలో పూర్తిచేయనున్నట్లు తెలిపారు. పెట్రోల్ బంకుల నిర్మాణానికి అనువైన స్థలాలను వెంటనేగుర్తించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్ కిషోర్, కుమార్ కుమార్, జెడ్పీ సీఈవో గోవింద్, డిపిఓ శ్రీనివాస్, ఏపీడీ చరణ్ దాస్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు గంగామణి, మండల మహిళా సంఘాల ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



ఖోఖో నిర్మల్ జిల్లా స్థాయి జట్టులో ఎంపికైన సభ్యులు

## ఖోఖోలో జిల్లా స్థాయి జట్టు ఎంపిక

సారంగాపూర్, నవంబర్ 19, ప్రభాతవార్త:

లక్ష్మణచందా మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్ 17 బాల, బాలికల ఖోఖో నిర్మల్ జిల్లా స్థాయి జట్టు ఎంపిక పోటీలు అట్టహాసంగా నిర్వహించారు. పోటీలకు ముఖ్య అతిథిగా స్థానిక ఎస్సై, విడీసీ అధ్యక్షులు, ఎంఈఓ అశోక్ వర్మ, ఎస్‌జిసి జిల్లా కార్యదర్శి రవీందర్ గౌడ్, జిల్లా అధ్యక్షులు అంబాజీ, డేవిడ్ కార్యదర్శి హాజరైయ్యారు. కన్వీనర్ స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజు నాయక్ విద్యార్థులు జిల్లా స్థాయిలో పోటీలకు ఎంపికైనట్లు ప్రకటించారు. జిల్లా బాలుర జట్టులో సభ్యులుగా జీ ధనుష్, ఎన్ హర్షవర్ధన్, కే రాజేశ్వర్, కే విష్ణు, డి వెంకీ, డి రుషివర్ధన్ ఆర్ మహేష్, టి మల్లేష్, సిహెచ్ నవదీప్, ఎస్ హర్షిత్, బి అనిల్ కుమార్, జిల్లా బాలికల జట్టు సభ్యులుగా పి అంజలి, జి శ్రీనిధి, ఆర్ వైష్ణవి, డి అశ్విత, ఎస్ నవీన కుమారి, ఎస్ నందిని, బి నవ్యశ్రీ, సిహెచ్ శ్రీవిద్య, ఆర్ అలేఖ్య, జి చందన, ఎస్ సహర్ష, పి నవ్యశ్రీలు ఎంపికయ్యారు. వారిని పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు జిల్లా స్థాయిలో ఎంపికైనందుకు అభినందించినారు.

## 21న తెలంగాణ ముదిరాజ్ 11వ వార్షికోత్సవ వేడుకలను జయప్రదం చేయాలి

### - తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యకుడు సెర్ల మురళి

ఆసిఫాబాద్, ప్రభాతవార్త:



తెలంగాణ ముదిరాజ్ మహాసభ 11వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరుపు కోవాలని ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యకుడు సెర్ల మురళి పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలో స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. మొట్టమొదటి సారి ముదిరాజులే మత్స్యకారులు అనే నినాదంతో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం నవంబర్ 21, 2014 న ఆవిర్భావం చెందిందని తెలిపారు.ఆవిర్భావం నాటి నుండి నేటి వరకు ప్రభుత్వంను మెప్పించి, ఒప్పించి మత్స్యకారుల జీవితాలలో గణనీయ మార్పులు తీసుకొచ్చిన సంఘం తెలంగాణ ముదిరాజ్ మహాసభ అని పేర్కొన్నారు. తెలంగాణ ముదిరాజ్ మహాసభ ప్రతి ముదిరాజ్ గుండెను తాకిందనడంలో ఎటువంటి సందేహం లేదన్నారు. ఈ నెల 21న ముదిరాజ్ వార్షికోత్సవంను పురస్కరించుకొని జిల్లాలోని ప్రతీ గ్రామంలో ముదిరాజ్ జెండాలను ఆవిష్కరణ చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం వార్షికోత్సవ వేడుకలను జయప్రదం చేయాలని కోరుతూ గోడప్రతులు ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రములో ముదిరాజ్ మండల అధ్యక్షుడు పులి సతీష్, నాయకులు శ్రీను, బాలేష్, రవి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## భీమారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ఎన్.సీ.డి ప్రోగ్రాం అధికారి డాక్టర్ అప్పల ప్రసాద్

జైపూర్, నవంబర్ 19, ప్రభాతవార్త



సిబ్బందికి సూచనలు చేస్తున్న డాక్టర్ అప్పల ప్రసాద్

భీమారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎన్.సీ.డి ప్రోగ్రాం అధికారి డాక్టర్ అప్పల ప్రసాద్ బుధవారం సందర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందిస్తున్న వైద్య సేవలు, జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు అసంక్రమణ వ్యాధులు పరీక్షలు చికిత్సలపై అవగాహన కార్యక్రమాలు, మందుల నిల్వలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వంశీకృష్ణ నర్సింగ్ అధికారులు ప్రశాంతి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు,జిల్లా మాస్ మీడియా అధికారి సి.హెచ్.ఓ బుక్క వెంకటేశ్వం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాధులు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కలిగించాలన్నారు. ఆసుపత్రుల్లో చిన్న చిన్న సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామన్నారు.భీమారం మండలంలోని గ్రామాలలో భీమారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా వైద్యులు అందుబాటులో ఉన్నారని, ఓపి సేవలను పెంచాలన్నారు. చలికాలంలో వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున కీటక జనిత వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్య వ్యాదులు రాకుండా దోమల నిర్మూలన కార్యక్రమం చేపట్టాలని కోరారు.

## వాడ బలిజ కులస్తులకు కుల సర్టిఫికెట్ ఇవ్వాలి

### - దర్ర దామోదర్ తెలంగాణ వాడ బలిజ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డిమాండ్

మంచిర్యాల, నవంబర్ 19, ప్రభాతవార్త

తెలంగాణ వాడబలిజ సేవా సంఘం ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లాలో వాడ బలిజలందరికీ కుల సర్టిఫికెట్లు ఇవ్వాలని స్థానిక తాసిల్దార్ రఫతుల్ల హుస్సేన్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా దర్ర దామోదర్ తెలంగాణ వాడపల్లి సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడిచిన మంచిర్యాల జిల్లాలో ఉన్న వాడబలిజ కుల సర్టిఫికెట్ అందడం లేదంటే దీనికి కారణం ప్రభుత్వాలా? పాలకులా అని విమర్శించారు. ఇప్పటికైనా కుల సర్టిఫికెట్లు ఇవ్వని ఎడల జిల్లా,రాష్ట్రవ్యాప్తంగా తాసిల్దార్ కార్యాలయాలు ముట్టడిస్తామని హెచ్చరించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గాని, తెలంగాణ వచ్చిన తర్వాత కానీ ప్రతి బీసీ కులాల జీవో కాపీలో క్రమంలో నెంబర్ మొదటి స్థానంలో నాలుగవ పేరుగా వాడబలిజ ఉందని అన్నారు. ఇంతవరకు కుల సర్టిఫికేట్ ఇవ్వలేదంటే ప్రభుత్వ పథకాలు పరిస్థితి చెప్పిన అక్కర్లేదని, ప్రభుత్వం అధికారులు వెంటనే స్పందించి వాడ బలిజలకు కుల ధ్రువీకరణ సర్టిఫికెట్లు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తోట మల్లికార్జునరావు తెలంగాణ వాడ బలిజ సేవా సంఘం అధికార ప్రతినిధి, బోడంకి చందు వాడబలిజ సేవా సంఘం రాష్ట్ర కార్యదర్శి, గార శంకర్ రాష్ట్ర నాయకులు, బోడెంకి మహేష్ జిల్లా అధ్యక్షులు, గగ్గూరి రాజన్న కోశాధికారి, గార నాగార్జున, బద్ది ఆదినారాయణ ములుగు జిల్లా నాయకులు, బొల్లె ఆదినారాయణ గగ్గూరి సత్తన్న పట్టణ అధ్యక్షులు మంచిర్యాల, నాయకులు పానెం సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.





## కేవీకే బెల్లంపల్లి ఆధ్వర్యంలో డ్రాఫ్ట్ సీడ్ బిల్-2025 పై అవగాహన

కాగజ్‌నగర్, నవంబర్ 19, ప్రభాతవార్త

కేవీకే బెల్లంపల్లి శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో డ్రాఫ్ట్ సీడ్ బిల్-2025 పై శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు, ఎఫ్‌పిఓ ప్రతినిధులు, ప్రగతి షీలా రైతులు, విత్తన ఉత్పత్తిదారులు, విత్తన వ్యాపారుల నుండి సూచనలు సేకరించేందుకు ప్రత్యేక సమావేశం అసిఫాబాద్ జిల్లాలోని దుర్గాన్ నగర్ రైతు వేదికలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డా. ప్రసూన, ప్రోగ్రాం కోఆర్డినేటర్, కువికే బెల్లంపల్లి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డ్రాఫ్ట్ సీడ్ బిల్-2025 ముఖ్యాంశాలను వివరించి, రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ప్రతిపాదించిన నిబంధనలు,సంస్కరణలు రైతులకు,విత్తన ఉత్పత్తి-వ్యాపార రంగాలకు ఎలా ఉపయోగపడతాయో వివరించారు. అనంతరం రైతులు, ఎఫ్‌పిఓలు,విత్తన ఉత్పత్తిదారుల నుండి డ్రాఫ్ట్ బిల్లుపై విలువైన సూచనలు స్వీకరించగా,వాటిని ప్రభుత్వానికి పంపించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అనంతరం పీఎం కిసాన్ సమ్మాన్ నిధి 21వ విడత నిధుల విడుదల కార్యక్రమం కేవికే బెల్లంపల్లి అధ్వర్యంలో దుర్గానగర్ రైతువేదిక లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీఎం కిసాన్ పథకం ప్రాముఖ్యత వ్యవసాయ విశ్వ విద్యాలయం వారు ఆంధిస్తున్న నాణ్యమైన విత్తనాల సమాచారం,యాసంగి పంటల సాగులో తీస్కోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ. వెంకటి , కెవికె సమన్వయ కర్త డా. ప్రసూన, ఏడీఏ మనోహర్, కెవికె శాస్త్రవేత్తలు, ఎంఏఓ కాగజ్‌నగర్ రామకృష్ణ,హార్టికల్చర్ అధికారి సుప్రజ,ఇఫ్కో ఏరియా మేనేజర్ వికాస్,వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీను, డీలర్లు,రైతులు పాల్గొనడం జరిగింది.

## అవార్డు గ్రహీతను సన్మానించిన తెలంగాణ వక్ఫ్ బోర్డ్ చైర్మన్

నిర్మల్ పట్టణం, నవంబర్ 19, ప్రభాతవార్త



ఇటీవల మహబూబ్ హుస్సేన్ జిగర్ అవార్డు పొందిన అబు జియా సయ్యద్ జలీల్ అజార్‌ను తెలంగాణ వాక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేని ఘనంగా సన్మానించారు. బుధవారం రోజున నిర్మల్‌లోని తన నివాసంలో శాలువా కప్పి మెమోంట్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పత్రికా రంగంలో చేసిన సేవలను గుర్తించి అవార్డు అందించడం జరిగిందని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థానంలో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు ఎండి. జీషణ్ అలీ, కాంగ్రెస్ లీడర్ అనీస్ అహ్మద్ ఖాన్, అల్మాస్ ఖాన్, జాహెద్ అలీ పాల్గొన్నారు.